తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
14 మే 2025
పేజీలు : 10
Follow :

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



**రూ.5కోట్ల 25 లక్షల 70 వేలతో బీటీ రోడ్డు నిర్మాణం**

**శంకుస్థాపన చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ**

**సదాశివపేట మే 13 (జనం సాక్షి)** గ్రామాల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రూ.5కోట్ల 25 లక్షల 70 వేల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. మంగళవారం సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామంలో ఆత్మకూర్ నుండి సింగూర్ ప్రాజెక్ట్ వరకు( 7.5 కిలోమీటర్) రూ.5కోట్ల 25 లక్షల 70 వేల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి ఎంపీ రఘునందన్ రావు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మారుమూల గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. గ్రామాల్లో కనీస సౌకర్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, తహసిల్దార్ సరస్వతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న,పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ,ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు,బీజేపీ నాయకులు,అధికారులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వారంలో 3000 క్వింటాళ్ల జొన్నల కొనుగోలు

**క్వింటాలు ధర రూ:3371, 15 రోజుల్లో రైతులకు ఖాతాల్లో జమ**



**న్యాల్ కల్, మే 13 (జనం సాక్షి) :** రైతులు దళారులతో నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ఉత్తర్వులు మేరకు ఏర్పాటు చేసిన "జొన్నల కొనుగోలు కేంద్రం"ను జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రైతులు కేంద్రానికి విక్రయించి సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ నెల 6న న్యాల్ కల్ లోని సహకార సంఘం కేంద్రంలో "కొనుగోలు కేంద్రాన్ని" ఏర్పాటు చేశారు. స్థానిక సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, కార్యదర్శి పడకంటి బసవరాజ్‌ల పర్యవేక్షణలో కొనసాగుతోంది. వారం రోజుల వివదిలో సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రైతులు కేంద్రానికి వచ్చి జొన్నలను విక్రయిస్తున్నారు. ఈ మేరకు ఈ నెల 13 వరకు దాదాపు 3000 క్వింటాల జొన్నలను కొనుగోలు చేసినట్టు కార్యదర్శి తెలిపారు. క్వింటాలుకు రూ:3371 చొప్పున రైతుల నుండి కొనుగోలు చేసి వారి వారి ఖాతాల్లో పక్షం రోజుల వ్యవధిలో జమ చేయనున్నట్లు తెలిపారు. తరచుగా కురుస్తున్న వర్షాలతో సాగుచేసిన పంటకు నష్టం వాటిల్లె ఆస్కారం అధికంగా ఉందని, రైతులు సాగుచేసిన జొన్న పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని సహకార సంఘం చైర్మన్ రైతులకు సూచించారు. రైతులు ముందస్తుగా కేంద్రానికి వచ్చి ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్, బ్యాంకు ఖాతా జిరాక్స్ పత్రాలను సమర్పించాలని సూచించారు. న్యాల్ కల్‌లోని సహకార సంఘం కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో నిల్వ చేసేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు లేని కారణంగా ప్రస్తుతానికి తాత్కాలికంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.

# తూకంలో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**చిన్నశంకరంపేట, మే 13 (జనం సాక్షి) :** వరి ధాన్యం కొనుగోలు తూకం విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం చిన్న శంకరంపేట మండలం గవ్వలపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం, వాయుపుత్ర రైస్ మిల్లు సంబంధించిన గోదాంను కలెక్టర్ పరిశీలించారు. *మిగతా 2లో..*



# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో మే 13 జనంసాక్షి**

జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వనపర్తి పట్టణం నుండి వెళ్ళే పాన్గల్, కొత్తకోట, పెబ్బేరు రహదారుల విస్తరణ పై సమీక్ష నిర్వహించారు,రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న షాపింగ్ యజమానులు, ఇళ్ల యజమానులకు నోటీస్‌లు జారీ చేసి రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**శిక్షణ పొందితే..**

# మట్టిలో మాణిక్యాలే..

**ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**మాగనూర్ మే 13 (జనం సాక్షి):** శిక్షణ పొందితే అందరూ మట్టిలో మాణిక్యాలేనని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణా కేంద్రం శిబిరాల సందర్భంగా మక్తల్ వైష్ణవి జూనియర్ బాలికల కళాశాల వారి ఆధ్వర్యంలో క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ దేశం కోసం ఆడుతున్నటు వంటి క్రీడాకారుల్లో 80 శాతం మంది క్రీడాకారులు ఇలాంటి మారుమూల ప్రాంతాల నుండి తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఈ దేశం కోసం ఆడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, గణేష్ కుమార్, ఆలూకూరి రవి కుమార్, అశోక్ గౌడ్, కున్సి నాగేందర్,హేమ సుందర్, శివరాం రెడ్డి, నాగేశ్వర్ రావు,కల్లూరి గోవర్దన్,ఎన్ ఎస్ యు ఐ రవి, డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆంజనేయులు, పిడి రాకేష్, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# వృధాగా 'మిషన్ భగీరథ'

**న్యాల్ కల్, మే 13, (జనం సాక్షి) :**

ఓ వైపు ఎండలు దంచి కొడుతున్నాయి, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. మరో వైపు గ్రామ పంచాయతీలకు తీవ్రమైన నిధుల కొరతతో గ్రామ పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారుతోంది. చిన్న పాటి మరమ్మతులను సకాలంలో చేపట్టకపోవడంతో మండలంలోని పలు గ్రామాల్లో తరచుగా తాగునీటి కోసం జనాలు ఇబ్బందులు పడుతున్నారు.

మండలంలో ప్రధాన తాగునీటి అవసరాల కోసం కొనసాగుతున్న మిషన్ భగీరథ నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో త్రాగునీటి సమస్య స్థానిక ప్రజానీకానికి ఇబ్బందులకు గురిచేస్తోంది. మిషన్ భగీరథ కార్మికులకు నెలల తరబడి గౌరవ వేతనాలు చెల్లించక పోవడంతో తరచుగా మిషన్ భగీరథ కార్మికులు విధులను బహిష్కరించడంతో నీటి సరఫరాకు తరచుగా అంతరాయం ఏర్పడుతోంది. తాజాగా మంగళవారం తెల్లవారు జామున న్యాల్ కల్ - మిర్జాపూర్ (ఎన్) పంచాయతీ రోడ్డు ప్రక్కన ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్ నుండి త్రాగునీటి శుద్ధిజలం లీకేజై వృధాగా పోతుంది. మిషన్ భగీరథ ఉన్నతాధికారుల కొరవడిన పర్యవేక్షణతో తరచుగా పైపులైన్ లు లీకేజీ వృధా అవ్వడం సర్వసాధారణంగా మారింది. ఉన్నతాధికారులు దృష్టి సారించి సకాలంలో మరమ్మతులు చేపట్టి త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ముగిసిన నరసింహ జయంతి ఉత్సవాలు



**నారాయణపేట మే13 (జనం సాక్షి):** షోడశ బాహు లక్ష్మీ నరసింహ సహిత శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో మంగళవారం చక్రస్నానంతో నరసింహ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ముగియాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. నరసింహ స్వామి ఉత్సవ మూర్తిని పల్లకి సేవ నిర్వహించి చక్రస్నానం చేయించారు .అనంతసేన ఆలయ అర్చకులు శ్రీపాద ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలకు సంస్కారం తోపాటు ఆధ్యాత్మికత గురించి వివరించి ధర్మ మార్గంలో నడిచే విధంగా చూడాలన్నారు. చిన్నారులకు సెల్ఫోన్ ఇవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు చదువుతోపాటు సంస్కారం నేర్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. కార్యక్రమం లో ఆలయ అర్చకులు నరసింహ చారి, అనిల్ దేశాయి, రాఘవేంద్ర, సేవాసమితి సభ్యులు శక్తి పీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానంద పురోహిత్ తదితరులు ఉన్నారు.

## ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఉప్పల వెంకటేష్‌కి ఆహ్వానం

**- ఆర్థిక సాయం అందించిన ఉప్పల వెంకటేష్**



**కల్వకుర్తి మే 13 (జనం సాక్షి)**
కల్వకుర్తి మున్సిపల్ పట్టణానికి చెందిన భగత్ సింగ్ తండాలోని నూతన దేవాలయంలోని విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 25,000 రూపాయల ఆర్థిక సహకారం అందించడం జరిగింది. ఈనెల 6,17,18,19 తేదీలలో జరిగే బ్రహ్మోత్సవాలకు కూడా రావలసిందిగా ఉప్పల వెంకటేష్‌కి భగత్ సింగ్ తండా ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్ధమోని రమేష్ గౌడ్, భగత్ సింగ్ తండా నాయకులు రాజు నాయక్, బాలు నాయక్, హర్యా నాయక్, దేవేందర్ నాయక్, భాస్కర్ నాయక్, బోడు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జనంసాక్షి రిపోర్టర్‌కు అభినందించిన ఆర్టీవో అధికారులు



**గద్వాల్ రూరల్ మే 13 (జనంసాక్షి) :**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయంలో రక్తదాన శిబిరం జనవరి 22వ తారీకు 2025 సంవత్సరమున భద్రత వారోత్సవాల కార్యక్రమం నిర్వహించగా అందులో పాల్గొని రక్త దానం చేసిన జనంసాక్షి రిపోర్టర్ సుదర్శన్ గౌడ్‌కు మంగళవారం ఆర్టీవో కార్యాలయం నందు జోగులాంబ గద్వాల జిల్లా ఆర్టీవో వెంకటేశ్వరరావు, ఎంవిఐ రాములు నాయక్, సూపర్డెంట్ రమేష్ కుమార్,అభినందిస్తూ వారి చేతుల మీదుగా రిపోర్టర్ సుదర్శన్ గౌడ్‌కు ప్రశంసా పత్రము అందజేసి అభినందించారు. రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణదాతగా నిలువచ్చని ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం ఆదర్శంగా తీసుకొని అత్యాశరప స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారి ప్రాణాలు కాపాడాలని అన్నారు.

## కల్బేమల్‌లో స్థల వివాదంతో ఇరు వర్గీయుల పరస్పర దాడులు

### పలువురికి రక్త గాయాలు.. చెదరగొట్టిన పోలీసులు

**న్యాల్ కల్, మే 13, (జనం సాక్షి) :** స్థల వివాదం నేపథ్యంలో నెలకొన్న ఘర్షణలో ఇరు వర్గీయులకు తీవ్ర గాయాలైన సంఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, కల్బేమల్ గ్రామంలో చోటు మంగళవారం మధ్యాహ్నం చేసుకుంది. స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, సంఘటనా స్థలంలో స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని సర్వే నెంబర్ 183లోని 47 ఎకరాల ప్రభుత్వ అసైన్ భూమిని గతంలోనే గ్రామానికి చెందిన 12 గురి అర్హులైన పేదలకు ఉచితంగా భూ పంపిణీ చేశారు. సర్వే నెంబర్ 183 లోనే మరో 8 గురికి ఇండ్ల నిర్మాణాల కోసం అనుమతి పత్రాలను అందించారు. ఐతే తాజాగా గ్రామానికి చెందిన "ఓ వ్యక్తి"..! ఇద్దరు రైతులకు పంపిణీ చేసిన అసైన్డ్ భూమిలో ఇంటి నిర్మాణం కోసం పనులు



చేపట్టడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరువురి మధ్య మాట మాట పెరగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో పలువురికి రక్త గాయాలయ్యాయి. కర్రలు, రాళ్లతో ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. దాదాపు గంట పాటుగా ఘటనా స్థలంలో



ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పరిస్థితి సుతిమించడంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు వెను వెంటనే హద్దునూర్ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై చెల్లా రాజశేఖర్ వెంటనే ఇద్దరు పోలీసులను సంఘటనా స్థలానికి తరలించారు. ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడుతున్న వారిని పోలీసులు చదరగొట్టారు. రక్త గాయాలైన పలువురిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట 3వ వార్షికోత్సవం



**జడ్చర్ల, మే 13 (జనం సాక్షి):** బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్టాపన 3వ వార్షికోత్సవ పూజలను మంగళవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట, జడ్చర్ల పట్టణంలో ఘనంగా నిర్వ హించారు. కావేరమ్మపేట గ్రంథాలయం ఎదురుగా, జడ్చర్ల కావేరమ్మపేట రోడ్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న బొడ్రాయిలను ప్రతిష్టించి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ పూజలను వేద పండితులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవత అయిన బొడ్రాయికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను, నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఇంటి ఆడపడుచులు బొడ్రాయిని అభిషేకించి అదే నీటితో ఇంటి కడపను కడిగారు. ముందుగా వేద పండితులు బొడ్రాయికి అభిషేకం కుంకుమార్చనలు నిర్వహించారు. బొడ్రాయి విశిష్టతను వివరించారు. గ్రామ దేవతలు, బొడ్రాయి ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. గ్రామంలోని మహిళలు, యువతి, యువకులు బొడ్రాయి వద్దకు తరలి రావడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. బొడ్రాయి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. బొడ్రాయి పండుగ పురస్కరించుకొని కావేరమ్మపేట శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతకు దేవాలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



## జాతర ఉత్సవాల్లో కుంభం శివకుమార్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 13 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలో మంగళవారం శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో జరిగిన జాతర మహోత్సవాల్లో మాజీ డిసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కుంభం.శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు. దేవాలయంలో శ్రీ.సత్యనారాయణ స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు శివకుమార్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు రఘురామయ్య గౌడ్, బాలాజీ గౌడ్,వెంకు గౌడ్‌తో పాటు ఎమ్మెల్యే పిఏ చిట్టెం. మాధవ్ రెడ్డిపేట మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోట్ల. రవీందర్ రెడ్డి,రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తూకంలో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పా టు చేసినట్లు వెల్లడించారు. కష్టపడి పండిం చిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని తీసుకువస్తారని పరిశుభ్రమైన ధాన్యానికి కొనుగోలు తీసుకువచ్చి మద్దతు ధర వచ్చే విధంగా రైతులకు అవగాహన చేయాలన్నారు. తూకం విషయంలో పారదర్శకత అవసరమని ఎటువంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. 71 మిల్లులకు ధాన్యం ఎగుమతి చేస్తున్నామని, రైతులు ఎవరికీ ఇబ్బంది లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. పేమెంట్ పెం డింగ్ జరగాల్సిన ధాన్యానికి విషయంలో మిల్లర్స్ అంగీకార పత్రం తీసుకుని 48 గంటల్లో అకౌంట్లో డబ్బులు అయ్యేవిధంగా చూస్తున్నామన్నారు. రాబోవు 15 రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట తాసి ల్దార్ మన్నన్, కొనుగోలు కేంద్ర నిర్వా హకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకుండా రాజీవ్ వికాసం అములు చేయాలి

**- బిఆర్ఎస్ కార్యకర్త ఎన్.అంజిలయ్య**



**మహమ్మదాబాద్ మే13 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ వికాసం సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకుండా రుణాలు చెల్లించాలని బిఆర్ఎస్ కార్యకర్త ఎన్,అంజిలయ్య అన్నారు. అనంతరం రాజీవ్ వికాసం సిబిల్ స్కోర్ అమ్ములు చేసే విధానం పెడితే లక్షలాది ప్రజలు అప్లికేషన్ చేసుకున్నవారు నష్టపోతారని ప్రభుత్వాన్ని కోరారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

## అంతర్ పంటలతో మరింత ప్రయోజనం - మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి,మే13(జనంసాక్షి):**
ఆరుతడి పంటల విధానంలో సాగు చేసే ఆయిల్ పామ్ తోటలతో అధిక లాభాలు పొందవచ్చని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రైతులకు హితవు పలికారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఆర్జించవచ్చని సూచించారు. వనపర్తి మండలం అచ్యుతాపురం గ్రామములో బోయిని వాసు 4 ఎకరాలలో సాగు చేస్తున్న ఫామ్ ఆయిల్ తోటను మాజీ మంత్రి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్గత పంటలకు పామ్ ఆయిల్ తోటలు అనువుగా ఉంటాయని నేలలకు తగిన పంటలను వేసి మరింత ప్రయోజనం పొందవచ్చన్నారు. భవిష్యత్తు తరాల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పామ్ ఆయిల్ తోటలు పట్ల రైతులకు అవగాహన కల్పించి సాగు దిశగా ప్రోత్సహించామని అన్నారు.పామ్ ఆయిల్ తోటల వల్ల రైతులు దీర్ఘకాల ఆదాయం పొందుతూ అంతర్గత పంటల వేసుకొని జీవనోపాధి పొందవచ్చని అన్నారు.మార్కెట్లో ఫామ్ ఆయిల్ మంచి గిరాకీ ఉన్నదని భవిష్యత్తు మొత్తం ఫాం ఆయిల్ తోటలదని అన్నారు. పంట సాగు చేస్తున్న రైతు వాసుకు పలుసూచనలు చేసి అభినందించారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట మాజీ సర్పంచ్ శారద ఆశన్న నాయుడు, బీఆర్ఎస్ నాయకులు చిట్యాల రాము,నరసింహ నాయకులు ఉన్నారు.

# అక్రమ ఇసుక రవాణా, ప్రాంతాలను పరిశీలించిన టాస్క్ ఫోర్స్




**కృష్ణ, మే 13 (జనం సాక్షి):**
కృష్ణ మండలంలో పరిధిలో ఇటీవల అక్రమ ఇసుక రవాణా పై వస్తున్న ఆరోపణలు పత్రికల కథనాలు వస్తున్న నేపథ్యంలో మంగళవారం కృష్ణ నది పరివాహక ప్రాంతాల్లో టాస్క్ ఫోర్స్ కమిటీ పరిశీలించింది. అక్రమ ఇసుక రవాణా అరికట్టడంలో భాగంగా కృష్ణానది పరివాహక ప్రాంతంలో మండల టాస్క్ ఫోర్స్ టీం తహసిల్దార్ బి. వెంకటేష్, ఎంపీడీవో జానయ్య, ఏఎస్సై సురేందర్ బాబు, ఇరిగేషన్ ఏఈ అజామ్ కు సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపుతామని అక్రమ ఇసుక రవాణా అరికడతామని స్పష్టం చేశారు.

# ఉమ్మడి జిల్లాలకు ఆల్ మెవా ఇంచార్జీల నియామకం

## సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుసేన్

**వనపర్తి,మే13 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో తమ సంఘాన్ని బలోపేతం చేయడం కోసం ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జీలను నియామకం చేసినట్లు ఆల్ మెవా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి షేక్ ఫరూక్ హుసేన్ తెలిపారు. హైదరబాద్ కు డాక్టర్ అజ్మతుల్ల, కరీంనగర్‌కు ముజిబ్ పటేల్, మహబూబ్ నగర్‌కు ముహమ్మద్ అబ్దుల్ రషీద్, మెదక్‌కు అసిం బిన్ అబ్దుల్లా, రంగారెడ్డికి వహీద్ షాహ్ నల్గొండకు ముహమ్మద్ జహంగీర్, నిజామాబాద్ కు సయ్యద్ అజమ్ హుస్సేన్, అదిలాబాద్‌కు ముహమ్మద్ ముసవిర్లను నియామకం చేసినట్లు, వీరి నియామకం మూడు సంవత్సారాలు అమల్లో ఉంటుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు, పూర్తి స్థాయిలో నూతన జిల్లాల యందు కార్య వర్గాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని వెల్లడించారు.

# మల్లికార్జునుడిని దర్శించుకున్న ఎమ్మెల్సీ అద్దంకి



**అమీన్పూర్, మే 13, (జనం సాక్షి)**
ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. మంగళవారం బీరంగూడ గుట్టపై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి శశిధర్ ఆధ్వర్యంలో దయాకర్ దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతలను అలవర్చుకుంటే మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. చెడు వేసినాలకు దూరంగా ఉండాలంటే భక్తి భావాన్ని పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కరెమ్మవ్వను దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీహరి



**కృష్ణ, మే13 (జనం సాక్షి):**
కృష్ణ మండలం చేగుంట గ్రామంలో శ్రీ కర్రెమ్మవ్వ దేవి జాతర సందర్భంగా అమ్మవారిని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజప్ప గౌడ,ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి,ఆలూకూరి రవికుమార్,అశోక్ గౌడ్, కున్సి నాగేందర్,హేమ సుందర్, శివరాం రెడ్డి, నాగేశ్వర్ రావు,కల్లూరి గోవర్ధన్,ఎన్ ఎస్ యు ఐ రవి, వీరేందర్ పాటిల్, విజయ్ గౌడ, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి విద్యుత్ శాఖ రూ.5 లక్షల పరిహారం



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 13 (జనం సాక్షి)**
కరెంటు షాక్‌తో మరణించిన రైతు కుటుంబానికి విద్యుత్ శాఖ రూ.5లక్షల పరిహారం అందజేసింది. నారాయణపేట జిల్లా కోస్గి మండలం లోదిపూర్ గ్రామానికి చెందిన రైతు వల్పాల్ చెన్నయ్య విద్యుత్ షాక్కు గురై చనిపోవడం జరిగింది.వారి భార్య భగవత మ్మకు మంగళవారం నారాయణపేట విద్యుత్ శాఖ కార్యాలయ ఇంఛార్జి జేఈ మొగులప్ప ఐదు లక్షల చెక్కును అందజేశారు. ఇందులో రూ.50,000 చెక్కు ఆమెకు ఇచ్చి మిగతా నాలుగు లక్షల 50,వేల రూపాయలు నాలుగు సంవత్సరాల వరకు ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం జోనల్ కార్యదర్శి వెంకోబ, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శాసముల బాలప్ప, జిల్లా కోశాధి కారి పటేల్ రంగారెడ్డి, జిల్లా సహా కార్యదర్శి ప్రభు విస్కీ, పగిడి మారి గ్రామ అధ్యక్షుడు నాగార్జున, మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, నారాయణపేట పట్టణ అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప, విద్యుత్ అధికారి జంగిడి మల్లేష్, బికేస్ ఉపాధ్యక్షుడు గౌడుగు లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి అంజప్ప యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు తంగు విశ్వనాథ్ రెడ్డి, బహార్ పేట్ నరసింహ శర్మపల్లి గ్రామ అధ్యక్షుడు వీరప్ప, అవంగాపురం అధ్యక్షుడు బాలప్ప, కోస్గి వల్పల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ఆర్థికసాయం

**రేవల్లి, మే 13 (జనంసాక్షి)**
గోపాల్ పేట్ మండల కేంద్రంలోని హరిజనవాడ కాలనీకి చెందిన చెన్నగళ్ల తిరుపతయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కర్రోళ్ళ స్వప్న భాస్కర్ తక్షణమే స్పందించి బాధితుడి కుటుంబానికి రూ.5,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నగళ్ల వెంకటయ్య, వెంకటరాములు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ తనిఖీ

**మాగనూర్, మే 13 (జనం సాక్షి):**
మాగనూర్ మండలంలోని అమ్మపల్లి గ్రామ పంచాయతీ నర్సరీ, ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీవో రహమతుద్దీన్ తనిఖీ చేశారు. ఎండలు ఎక్కువ ఉండటం వలన ఉపాధి హామీ కూలీలు ప్రతిరోజూ ఉదయం 7:00 గంటలకే పనులకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా నర్సరీ మొక్కలకు ప్రతిరోజూ రెండు పూటలా నీళ్ళు పట్టాలని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 13 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లాలో పాలీసెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిశాయనీ జిల్లా కో ఆర్డినేటర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. 2025 సంవత్సరం ప్రవేశం కోసం జరిగిన ఈ పరీక్షకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలో మూడు కేంద్రాలు,కోస్గి లో ఒక పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ పరీక్షకు మొత్తం1382 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 1303 మంది హాజరయ్యారని తెలిపారు. ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందనీ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి ఎమ్మెల్యే అందజేత

**వనపర్తి బ్యూరో మే 13 జనంసాక్షి**



మంజూరైన ఎల్ ఓసిని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం హైదరా బాదులోని తన కార్యాలయంలో బాలుడి తండ్రి అశోక్ అందజేశారు. పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన బూసని అశోక్ కుమారుడు గౌతమ్ ప్రమాదవశత్తు రోడ్డు ప్రమాదంలో కాళ్లనుోల్పోయారు. ఈ క్రమంలో వైద్యం చేయించుకునేందుకు తమ ఆర్థిక స్తోమత లేదని, వైద్యపరమైన ఆర్థిక సహాయ సహకార అందించాలని కుటుంబ సభ్యులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిని కోరడంతో అందుకు స్పందించిన ఆయన ప్రభుత్వ పరంగా చికిత్స నిమిత్తం 1లక్ష 25 వేల రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. ఆపద కాలంలో ఆర్థిక స్తోమత లేని తమ కుటుంబానికి ఎమ్మెల్యే అండగా నిలిచారని అడిగిన వెంటనే ప్రభుత్వపరంగా ఎల్‌ఓసి మంజూరు చేయించి తన కుమారుడికి వైద్యపరమైన సహాయం అందించినందుకు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలకు రావాలి
## ప్రభుత్వ సలహాదారుకు ఆహ్వానం



**శివ్వంపేట మే 13 జనంసాక్షి :**
అతి త్వరలో శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో దేదీప్యమానంగా నిర్మితమైన శ్రీ గురుఫీఠంలో ప్రతిష్టించబోయే శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం, అలాగే శ్రీ షిరిడి సాయిబాబా దేవతామూర్తుల విగ్రహ, యంత్ర ప్రతిష్ట మహోత్సవానికి ప్రత్యేకంగా రావలసిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, పౌరసంబ దాలు హర్కర వేణుగోపాల్‌ను మంగళవారం శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, వేణుగోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి తాను తప్పక వస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు శివ కుమార్ గౌడ్ తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు

**- ఇన్చార్జ్ మండల పంచాయతీ అధికారి పాల్త్యావత్ మహేష్**

**బిజినయపల్లి మే 13 జనం సాక్షి.**
బహిరంగ ప్రదేశాల్లో చెత్త, ఇతర వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తప్పవని ఇన్చార్జ్ మండల పంచాయతీ అధికారి పాల్త్యావత్ మహేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బిజినపల్లి మండల కేంద్రంలోని పలు దుకాణాలను, ఫుడ్ స్టాళ్లను, హోటళ్లను, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను, రెస్టారెంట్లను మంగళవారం గ్రామపంచాయతీ శానిటేషన్ అధికారులు తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా టీ గ్లాసులు, ప్లేట్లు, కూరగాయలు, కుళ్లిపోయిన మాంసం, వాటి వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో, రోడ్డు పక్కన, కాలువల్లో వేయకూడదని గ్రామపంచాయతీ చెత్త సేకరించే వాహనాలలో వెయ్యాలని అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాల యజమానులపై పంచాయతీరాజ్ చట్టం- 2018 ప్రకారం చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడుననీ నోటీసులు జారీ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ శానిటేషన్ అధికారులు శ్రీశైలం, జశ్వంత్, రవి పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి

**- జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**
**- ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి**
**- ఐకేపీ కొనుగోలు కేంద్రం తనిఖీ**



**నంగునూరు మే 13 (జనం సాక్షి)**
ధాన్యం కొనుగోళ్ళలో రైతులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ సూచించారు. మంగళవారం నంగునూరు మండలం పాలమాకులలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం నంగునూరు మండల పరిషత్ కార్యాలయంలో వివిధ అభివృద్ధి పథకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలమాకుల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లపై ఆరా తీశారు. కొనుగోలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అభివృద్ధి పథకాలపై జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి దేవికి దేవి, ఇందిరమ్మ హౌసింగ్ డిప్యూటీ ఈఈ శంకర్‌లతో కలిసి అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లకు చెందిన రికార్డులను పరిశీలించారు. నంగునూరు మండలంలో రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఎలా జరుగుతోంది అని అడిగారు రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు. అవకతవకలు జరిగితే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మప్ప, ఇందిరమ్మ హౌసింగ్ ఏఈ మౌనిక, ఎంపిఓ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.





**ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన అదనపు కలెక్టర్**
మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో సాగవుతున్న ఆయిల్ ఫామ్ తోటలను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు తిప్పని నాగేంద్రం తోటను సందర్శించి రైతుతో మాట్లాడారు. ఆయిల్ ఫామ్ సాగు ఇబ్బందులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా రైతు తిప్పని నాగేంద్రం మాట్లాడుతూ ఆయిల్ ఫామ్‌ను మొత్తం ఏడు ఎకరాలలో సాగు చేశానని చెప్పారు. అయిదు ఎకరాలలో ముందుగా సాగు చేశానని, ఈ సంవత్సరమే ఈ విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ గెలలు కోసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరమే తనకు సుమారు రూ. 4.5 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. సాగులో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, మండల వ్యవసాయ అధికారి బి.గీత, రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజ్వారం, ఎల్కూర్ గ్రామాలలో గాలికుంటు టీకాల శిబిరాలు

**మల్దకల్ మే13(జనంసాక్షి)**
మండల పరిధిలోని బిజ్వారం, ఎల్కూర్ గ్రామాలలో ఉచిత గాలికూంటూ వ్యాధినివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. మండల పశు వైద్య అధికారి డాక్టర్ వినయ్ కుమార్, డా.ఉష మాట్లా డారు. గాలికుంటూ వ్యాధి వచ్చిన పశువులలో నోటిలో, గిట్టల మధ్యలో పుండ్లు కావటం చోంగ కారటం,పశువు మేత తినకపో వటం, జ్వరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ వ్యాధి సోకిన పశువును మంద నుంచి వేరుచేసి చికిత్స అందంచాలి,ప్రతి రోజు నోటిని గిట్టలని పోటాష్యామ్ పర్మాంగానేట్ లోషన్‌తో కడగాలి,వ్యాధి సోకిన పశువుకు జొన్న సంకటి, జావావంటివి తాగిచాలి, పాడి పశువులలో ఈ వ్యాధి వలన పాలు తగ్గిపోవటం, చూడి పశువులు ఈసుకపోవటం అపుడప్పుడు మరణాలు కూడా సంభవిచటం జరుగుతుంది. గాలి కుంటూ వ్యాధి రాకుండా ముందుగానే టీకాలు వేయించుకోవా లని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 279 తెల్లపశువులు 42 గేదెలకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. రాజేంద్ర, యుగేందర్ రెడ్డి, గోవ ర్ధన్,



అర్జున్ సింగ్, రామాంజనేయులు, మంద రాముడు, రమేశ్వరయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పాలిసెట్

**నంగునూరు మే 13 (జనం సాక్షి)**
రాష్ట్రంలోని పాలిటెక్నిక్‌లలో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్, వ్యవసాయ, పశువైద్య డిప్లమా కోర్సులలో ప్రవేశం కోసం నిర్వహించిన పాలిసెట్- 2025 ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని సిద్దిపేట గజ్వేల్ పట్టణాలలోని పరీక్షా కేంద్రాలలో మంగళవారం నిర్వహించిన పరీక్షకు 94.6 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని పాలిసెట్-2025 సిద్దిపేట, గజ్వేల్ సమన్వయకర్తలు అలుగోజు గోవర్ధన్, సి.హెచ్. కృష్ణారావు తెలిపారు. 12 రోజుల్లో ఫలితాలు విడుదలవుతాయని చెప్పారు. జిల్లాలో మొత్తం 3,801 మంది పాలిసెట్‌కు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వీరిలో 1,781 మంది బాలురు, 2,020 మంది బాలికలు ఉన్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 3,596 మంది పరీక్షకు హాజరు కాగా 1,678 బాలురు, 1,918 మంది బాలికలు హాజరయ్యారని వివరించారు. సిద్దిపేట పట్టణంలో ఐదు పరీక్షా కేంద్రాలలో బాలురు 1,217, బాలికలు 1,389 కలిపి మొత్తం 2,606 విద్యార్థులకు బాలురు 1,141, బాలికలు1,326 మంది కలిపి మొత్తం 2,467 మంది పరీక్షలు రాశారని సిద్దిపేట సమన్వయకర్త ఆలుగోజు గోవర్ధన్ తెలిపారు. గజ్వేల్ పట్టణంలో మూడు పరీక్షా కేంద్రాలలో బాలురు 564, బాలికలు 631 కలిపి మొత్తం 1,195 మందికి



గానూ బాలురు 537, బాలికలు 592 కలిపి మొత్తం 1,129 పాలీసెట్ రాశారని గజ్వేల్ పాలిసెట్ సమన్వయకర్త కృష్ణారావు వివరించారు.



# ఘనంగా ప్రపంచ భూమి దినోత్సవం

**అమీన్పూర్, మే 13 (జనం సాక్షి) :** మెడికవర్ హాస్పిటల్స్, గ్రీన్ ఇండియాతో కలిసి పర్యావరణ సంరక్షణ పట్ల 'డిఫారెస్టేషన్ నుంచి రీఫారెస్టేషన్ వరకు – సాంప్రదాయ పద్ధతుల నుంచి డిజిటల్ మార్గాల్లోకి' అనే ధ్యేయంతో ఓ సమగ్ర గ్రీన్ ఇనిషియేటివ్‌ను ప్రారంభించింది. మంగళవారం ఈ కార్యక్రమంలో భాగంగా రామ చంద్రాపురం పట్టణ పరిధిలోని అశోక్ నగర్ మెడికవర్ హాస్పిటల్స్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కిరణ్మయి, యూరాలజిస్ట్ డాక్టర్ రవితేజ, డాక్టర్ సూర్యసుబ్బు, పల్మనాలజిస్ట్ డాక్టర్ రవితేజ, ఈఆర్ హెడ్ రవితేజ, జనరల్ సర్జన్ డాక్టర్ వంశీ భరత్, హాస్పిటల్ సిబ్బంది హాస్పిటల్ ఆవరణలో మొక్కలు నాటి, వాటిని స్వయంగా సంరక్షించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భ ంగా మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్





హెడ్ మల్లేష్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ దిశగా మెడికవర్ హాస్పిటల్స్ డిజిటల్ టెక్నాలజీని కూడా వినియోగిస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో తొలి పేపర్‌లెస్ హెల్త్‌కేర్ వ్యవస్థను అందిస్తున్న ఆసుపత్రులలో మెడికవర్ హాస్పిటల్స్ ముందంజలో ఉందన్నారు. డిజిటల్ పేషెంట్ రికార్డులు, ఇ-ప్రిస్క్రిప్షన్లు, గ్రీన్ అడ్మినిస్ట్రేటివ్ పద్ధతులతో కాగిత వినియోగాన్ని తగ్గిస్తూ, ఆపరేషనల్ స్థాయిలో సుస్థిరతను సాధిస్తోందని అన్నారు. భూమి మానవులకే కాదు లక్షలాది జంతువులకి, మొక్కలకు నిలయం అన్నారు. కానీ మానవులు తమ అవసరాలకి అనుగుణంగా భూమికి అనేక రకాలుగా హానిని కలిగిస్తున్నారని చెప్పారు. దానివల్ల వరదలు, వాతావరణ మార్పులు, కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ వంటి అనేక సమస్యలు దారితీస్తున్నాయని తెలిపారు. గ్రీన్ ఇండియా ఫౌండర్ సంతోష్ మాట్లాడుతూ డిఫారెస్టేషన్ సమస్యల నుంచి రీఫారెస్టేషన్ చర్యలకు, పర్యావరణ పరిరక్షణకు టెక్నాలజీని కలుపుకున్న మెడికవర్ హాస్పిటల్స్ మాదిరి మోడల్‌కు ప్రాచుర్యం అవసరం అన్నారు. ఇది నిజంగా ఒక బెన్చ్‌మార్క్ అని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో గ్రీన్ ఇండియా రాష్ట్ర ఇంచార్జ్ సతీష్, సిద్ధిపేట ఇంచార్జ్ రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఇలాంటి సంస్థల పర్యావరణ నాయకత్వం గ్రామ స్థాయిలో మార్పులకు నాంది పలుకుతుంది. మేము ఇలాంటి కార్యక్రమాలకు మద్దతుగా ఉండ డం గర్వంగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# ఘనంగా లక్ష్మి నరసింహ స్వామీ రథోత్సవం







**మాగనూర్(జనం సాక్షి):**
మా గనూర్ మండల కేంద్రంలో నీ శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ బ్రమొత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజా మున 5:30 గంటలకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే మంగళ హారతులతో స్వామి వారి తేప్పోత్సవం, పాలవుట్ల కార్యక్రమం వైభవం గా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భక్తులు భక్తి పారవశ్యంతో పాల్గొన్నారు. కాగా ఈ ఉత్సవాల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు బిజెపి రాష్ట్ర నాయకులు బి కొండయ్య బిఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ అధ్యక్షులు వాకిటి వాబయ్య, ప్రధాన కార్యదర్శి పి బాలు, కోశాధికారి ఆలం కుంట ఆంజనేయులు, వచ్చిన అతిథులను శాలువాలతో సత్కరించారు. ఉత్సవాల్లో చుట్టుపక్కల గ్రామాలే కాకుండా మహారాష్ట్ర కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం పాలవుట్ల కార్యక్రమం ఘనంగా జరిగింది.



## పేద ప్రజలకు సీఎం సహాయనిధి భరోసా

### ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్, మే 13 (జనంసాక్షి)**
మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం తన నివాసంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను అందజేశారు. అమరచింత పట్టణానికి చెందిన వేంకటేశ్వరికి రూ. 17,500, మక్తల్ మండలం సామన్ పల్లి గ్రామానికి చెందిన అనిల్‌కు రూ. 18,500, చిన గోప్లాపూర్ కొండా రెడ్డికి రూ. 16,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, మాజీ ఎంపీటీసీ కోళ్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలి శ్రీనివాస్, ఒబ్లేష్, చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన బొడిగెల



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 13 (జనం సాక్షి):**
హైదరాబాద్‌లో ఎస్సీ కమీషన్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను మంగళవారం బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భ ంగా నారాయణపేట జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ కేసుల్లో పోలీసుల తీరుపై ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో బీఎస్పీ నారాయణ పేట సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్,బీఎస్పీ కోయిల్కొండ మండల అధ్యక్షులు గడ్డం హన్మంతు,బీఎస్పీ నాయకులు రమేష్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి పొదుపే.. వృద్ధాప్యంలో జీవనోపాధి

- నాటి యాభై రూపాయల పొదుపే నేడు కోటికి పడిగా
- అంక్షాపూర్ పురుషుల పొదుపు సంఘం 25 వసంతాల వార్షికోత్సవం
- అంక్షాపూర్ అన్ని గ్రామాలకు ఆదర్శం
- వ్యవస్థాపక అధ్యక్షుడు నరోత్తం రెడ్డి



**నంగునూర్, మే 13 (జనం సాక్షి)**
వ్యక్తి తాను సంపాదించిన సంపాదనలో ఎంతో కొంత పొదుపు చేసుకున్నప్పుడే అది వృద్ధాప్యంలో ఎంతో ఉపయోగపడుతుందని అంక్షాపూర్ పురుషుల పొదుపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బూసిరెడ్డి నరోత్తం రెడ్డి అన్నారు. నంగునూర్ మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామంలో 18 సంవత్సరాల నిండిన పురుషులు తాము కూడా ఎంతో కొంత పొదుపు చేసుకోవడం అలవాటు చేసుకోవాలని ఉద్దేశంతో 2000 సంవత్సరంలో మనిషి ఒక్కంటికి నెలకు50 చొప్పున 46 మంది కలిసి ఒక సంఘంగా ఏర్పాటు చేసుకొన్నారు.

అదే సంఘం 2025 సంవత్సరం మార్చినాటికి 324 మంది సభ్యులతో ఒక కోటి 16 లక్షలతో పడిగెత్తి కొనసాగుతున్న ఈ సంఘం పరిసర ప్రాంత గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది. ఆ సంఘం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షిక సమావేశాన్ని మంగళవారం సంఘ సభ్యులతో కలిసి వార్షిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గత 25 సంవత్సరాల నుండి అంచలంచెలుగా ఎదిగి కోటికి పడేగెత్తిన సంఘంలో జరిగిన లావాదేవీలపై చర్చించి వచ్చే సంవత్సరం నాటికి అంచనాలు వేసుకొని ప్రణాళికలు తయారు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్న పబ్బ అనంతరాజయ్య అధ్యక్షతన వార్షిక సమావేశం జరిగింది 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాడు సంఘం స్థాపించిన అధ్యక్షుడు బూసి రెడ్డి నరోత్తం రెడ్డిని, నాటి నుండి నేటి వరకు అధ్యక్షులుగా కొనసాగిన వారిని ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించి సమావేశంలో శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటేరియల్ అందజేశారు. ఈ సమావేశానికి హాజరైన నరోత్తం రెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం నెలకు 50 రూపాయలను పొదుపు చేసుకోవడానికి ఏర్పాటు చేసుకున్న ఆ సంఘమే నేడు కోటి రూపాయలకు పడగ నెత్తిందన్నారు. గత 25 సంవత్సరాలలో వాటినే నెల నెల ఒకరికి ఒకరు అప్పురూపంలో తీసుకుంటూ ఎవరి దయాదాక్షిణం లేకుండా సభ్యుల డబ్బులతోనే స్వంత భవనం ఏర్పాటు చేసుకొని సిబ్బందిని పెట్టుకొని నేటి కాలాన్ని కనుగుణంగా కంప్యూటర్ ద్వారా లావాదేవీలను నడిపించుకోవడం శుభ పరిణామం అన్నారు. కొన్ని గ్రామాలు వివిధ రూపాలలో అభివృద్ధి చెందితే అంక్షాపూర్ గ్రామం మాత్రం వారి సొంత కష్టార్జితంతో పొదుపులు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది పరిసర ప్రాంత గ్రామాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఘం మరింత అభివృద్ధి చెంది రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. సంఘం ప్రథమ సభ్యుని ఖాతాలో 25 సంవత్సరాలలో దాదాపు 50వేల రూపాయలు నిలువ అయినట్లు ఆయన తెలిపారు. సమావేశం అనంతరం మరల సంఘానికి అధ్యక్షుడిగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడిగా చంద్రారెడ్డి తోపాటు 11 మంది పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సమితి అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షులు వెంకట కృష్ణారెడ్డి, బెజుగామ రాములు, బందారం సూరయ్య, సునంద రెడ్డి, నరసింహారెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## వినియోగదారుల హక్కుల కమిషన్ వైస్ చైర్మన్‌గా మల్లేష్ యాదవ్

**తూప్రాన్ మే 13 (జనం సాక్షి):**
జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ( నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్) మెదక్ జిల్లా వైస్ చైర్మన్‌గా మల్లేష్ యాదవ్‌కు నియామక పత్రం అందజేసినట్లు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఎంవిఎల్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ తనకు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వైస్ చైర్మన్‌గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహిస్తానని పేర్కొన్నారు. తనకు మెదక్ జిల్లా వైస్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన జాతీయ చైర్మన్ డాక్టర్ ఎంవిఎల్ నాగేశ్వరరావుకు, జాతీయ వినియోగదారుల ఫోరం ప్రచార కమిటీ చైర్మన్ పొట్టపెంజర రమేష్‌కు, మెదక్ జిల్లా చైర్మన్ బాలసాయి హరిప్రసాద్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బెల్ట్ షాపులపై దాడి కేసు నమోదు



**శివ్వంపేట మే 13 జనంసాక్షి:**
అక్రమంగా మద్యాన్ని ఇతరులకు విక్రయిస్తే శాఖపరంగా కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ గోపాల్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని గోమారం, సికింద్లాపూర్, చంది గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై ఎక్సైజ్ సిఐ గోపాల్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. దాడుల్లో గోమారం చెందిన వెంకటేష్ అక్రమంగా నిల్వ ఉంచిన 1.8 లీటర్ల మద్యం సీసాలను అలాగే 2.6 లీటర్ల బీరు బాటిలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఏస్ఐ అజీస్ అహ్మద్, సిబ్బంది ఉన్నారు.

## సిపిఎస్ రద్దు విషయంలో సానుకూల స్పందన

**చిన్నశంకరంపేట మే 13(జనం సాక్షి)**
టీఎస్ సిపిఎస్ ఈ యు రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ప్రిన్సిపాల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ (ఐఏఎస్)ను కలిసి సిపిఎస్ రద్దు ఎంత ఆవశ్యకతనో తెలియ జేస్తూ, ఇదివరకే సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేస్తున్న రాష్ట్రాల జాబితా మరియు అక్కడ అమలు అవుతున్న ఓపిఎస్ విధానం గురించి తెలియజేసినట్లు సిపిఎస్ మెదక్ జిల్లా ఆర్థిక కార్యదర్శి మైలారం చందం తెలిపారు. సిపిఎస్ రద్దు చేస్తే ఉద్యోగ ఉపాధ్యాయు లకు ప్రతి నెల ప్రభుత్వం చెల్లించే మాచింగ్ గ్రాంట్స్ కూడా మిగిలిపోతాయి అని, దీంతో పాటు ప్రతి నెల ప్రభుత్వానికి 300 కోట్ల ఆదాయం సమకూరుతుందని తద్వారా ప్రభుత్వానికి ఆదాయం తో పాటు ఇంచు మించు 3 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాల్లో ఆర్థిక బరోసా కల్పించినట్లుఅవుతుందని సూచించినట్లు తెలిపారు. సిఎం ఎన్నికల్లో ఇచ్చిన హామీ కూడా నెరవేరినట్టు అవుతుందని చక్కని వివరణతో కూడిన ఫైల్ అందించినట్లు తెలిపారు. మెదక్ జిల్లానుండి ఆర్థిక కార్యదర్శి మైలారం చంద్రం , కరోళ్ళ దేవయ్య, కూరాకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసం దరఖాస్తుల వెరిఫికేషన్ వేగంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, మే 13 (జనం సాక్షి ):**
రాజీవ్ యువ వికాసం పథకంకు సంబందించిన లబ్ధిదారుల డెస్క్ వెరిఫికేషన్, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, గ్రామాలలో తాగునీటి ఎద్దడిపై నివారణ ప్రక్రియ మీద, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, ఎంపీడీవోలతో కలిసి జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం సంబంధించి బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్,ఎస్సి కార్పొరేషన్ ఈడి అధికారులతో డెస్క్ వెరిఫికేషన్ వివరాలని అడిగి తెలుసుకున్నారు. డెస్క్ వెరిఫికేషన్ పూర్తి అయిన దరఖాస్తులలో ఎంత మందిని అర్హులుగా గుర్తించ్చారో వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరలో అర్హత గల లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని గ్రౌండింగ్ విషయంలో చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకోవాలని తాగునీటిపై క్షేత్రస్థాయిలో సమస్యలు ఉత్పన్నమైన పక్షంలో నివృత్తికి చేస్తూ గ్రామాలలో ప్రజలకు తాగునీరు సమృద్ధిగా అందజేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి అర్హులకి సంక్షేమ ఫలాలను అందించాలన్నారు.

## కేతకీలో బీదర్ సౌత్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**ఝరాసంగం, మే 13(జనం సాక్షి):**
దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయానికి మంగళవారం బీదర్ సౌత్ ఎమ్మెల్యే డా, శైలేంద్ర బెల్దేలె దర్శించుకున్నారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ రాజగోపురం ముందు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ఆవరణలోని అమృతగుండంలో స్నానాలను ఆచరించి గర్భగుడిలోని పార్వతీ సమేతంగా సంగమేశ్వర స్వామి వారికి అభిషేకం, మంగళ హారతి వంటి ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కే. మల్లయ్య స్వామి తదితరులు ఉన్నారు.

## మండల పరిషత్ రికార్డుల వార్షిక తనిఖీ

**ఝరాసంగం, మే 13(జనం సాక్షి):**
మండల పరిషత్ కార్యాలయ రికార్డులను ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారిని ఆర్. స్వప్న మంగళవారం తనిఖీ చేశారు. 2022-23,2023-24 ఆర్థిక సంవత్సరాలకు గాను రికార్డులను పరిశీలించారు. ఆయా సంవత్సరాల లో మండల పరిషత్ కు వచ్చిన బడ్జెట్ ఎంత ఏ ఖర్చులకు వినియోగించారు అనే విషయాలను పరిశీలించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ సహాయకులు మంజుల, ఎంపీడీవో సుధాకర్, సీనియర్ నాయకులు రాజేశ్వర్, జూనియర్ సహాయకులు విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షుడిగా సిరిగద్దె దామోదర్



**చిన్నశంకరంపేట, మే 13 (జనం సాక్షి)**
మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య అధ్యక్షతన, మెదక్ జిల్లా అధ్యక్షులు సాయి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో మెదక్‌లో నూతనంగా జిల్లా కార్యవర్గంను ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా అధ్యక్షులు సాయి ప్రసాద్ యాదవ్ నేడో పట్టణంలో తెలిపారు. జిల్లా కార్యవర్గంలో చిన్నశంకరంపేట మండల కేంద్రానికి చెందిన సిరిగద్దె దామోదర్ ను చిన్నశంకరంపేట మండల అధ్యక్షుడిగా నియమపకమయ్యారు.

అలాగే మందాపూర్ గ్రామానికి చెందిన పుట్టి అనిల్ కుమార్ ప్రదాన కార్యదర్శిగా, అంబాజీపేట గ్రామానికి చెందిన ఉపాధ్యక్షుడుగా మంగలి లక్ష్మన్‌లను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీలో తనను గుర్తించి మండల అధ్యక్ష పదవికి తన నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య, మెదక్ జిల్లా అధ్యక్షుడు సాయి ప్రసాద్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల ఆరోగ్యానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం

### పిసిసి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

**కొల్చారం, మే 13 (జనం సాక్షి):**
ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ ఆవుల రాజిరెడ్డి అన్నారు. కొల్చారం మండలానికి చెందిన 19 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన మొత్తంసుమారుగా 9 లక్షల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వంతో పాటు ఆవుల రాజిరెడ్డికి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడారు. “ప్రజల సమస్యలు పరిష్కరించడమే నా ధ్యేయం. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సహాయం చేరేలా నిబద్ధతతో పనిచేస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు ఇదే ఉదాహరణ” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, అంసన్పల్లి సొసైటీ చైర్మన్ మన్నె రాములు, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు పైతర అనిల్, తాజా మాజీ సర్పంచులు మన్నె శ్రీనివాస్, మాధవి శ్రీశైలం, యోహాన్ గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# వైభవంగా రేణుకా ఎల్లమ్మకు బోనాలు

- అమ్మ వారి ఆశీస్సులు అందరికి కలిగి ఉండాలి
- పి సీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



**కొల్చారం, మే 13 (జనం సాక్షి):** ఆదిశక్తి పరాశక్తి అమ్మ రేణుకా మాతకు అంగరంగ వైభవంగా బోనాలను ఊరేగించారు. ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం రేణుక మాతకు పసుపు కుంకుమ లతో అందంగా అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలను ధరించిన మహిళలు నెత్తిన పెట్టుకుని ప్రధాన విధుల గుండా ఊరేగించారు. కళ్యాణ మహోత్సవంలో నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి పిసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ లు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారిని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

అనంతరం మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి పిసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజి రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా ఉదయం కుమ్మరి వారి నుండి ఏడంత్రాల బోనం, ఎర్కల వారినుండి ఎరుకల బుట్టిని ఎదుర్కొచ్చారు.

అనంతరం గౌడ సంఘం సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం కొల్చారం గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించి ప్రతి సంవత్సరం అమ్మవారి కళ్యాణం, బోనాల నిర్వహణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్న గౌడ సంఘ సభ్యులను అయన అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ పెద్దలతో పాటు తదితర గ్రామాలనుండి విచ్చేసిన పెద్దలకు గౌడ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఉత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కరెంటు ఉమాదేవి గౌడ్,మాజీ ఎంపిటిసి సభ్యులు అరుణ కృష్ణ గౌడ్, రామకృష్ణగౌడ్,శివ కుమార్ గౌడ్ , రామ గౌడ్, వెంకట్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, కిరణ్ గౌడ్,వెంకట్ గౌడ్, రాజేందర్ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్,రామా గౌడ్, పాపా గౌడ్,లక్ష్మణ్ గౌడ్, ఉపేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాద గౌడ్,గణేష్ గౌడ్, నారగౌడ్,శేఖర్ గౌడ్, అరుణ్ కుమార్ గౌడ్, ప్రతాప్ కుమార్ గౌడ్,క్రాంతి గౌడ్, దిక్షిత్ గౌడ్, సజయ్ గౌడ్, గ్రామపెద్దలు జూలకంటి సంగమేశ్వర్, ప్రభాకర్,,సొసైటీ చైర్మన్ మనోహర్, మాజీ ఉప సర్పంచ్ లు చిన్న రాములు, వై కృష్ణ తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**680 గ్రాముల గంజాయి సీజ్**




**గద్వాల్ రూరల్ మే 13 జనంసాక్షి**

జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో అనుమాన స్పదంగా తిరుగుతూ గంజాయి విక్రయించడానికి ప్రయత్నిస్తున్న యం డి బషీర్ తండ్రి మౌలాలి గద్వాల్ పట్టణం చింతల్ పేటకు చెందిన వాడిగా గుర్తించారు. అతన్ని వద్ద నుండి 680 గ్రాముల గంజాయిని స్వాధీన పరచుకున్నీ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన గద్వాల్ పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్.యం డి బషీర్ సోలాపూర్, హైదరాబాద్ దూల్పేట్‌లో గుర్తు తెలియని వ్యక్తుల నుండి 2 కేజీల వరకు గంజాయిని కొనుగోలు చేసి గద్వాల పట్టణంలోని యువకులకు 10 గ్రాముల గంజాయిని 400 నుడి 500 రూపాయల వరకు గత కొన్ని నెలల నుండి విక్రయిస్తున్నట్లు ఇతను నుండి గంజాయిని కొనుగోలు చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని గద్వాల్ పోలీసులు తెలియజేశారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**ఆగి ఉన్న డిసియంను ఢీ కొట్టిన కారు**

**వెల్దండ మే 13 (జనంసాక్షి) :** వెల్దండ మండలం జాతీయ రహదారిపై కొట్ర గేటు సమీపంలో హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై ఆగి ఉన్న ఆగి ఉన్న సీకుల డీసీఎంను వెనకి వైపు నుంచి ఢీ కొట్టిన కారు. ఏడాది పాప దుర్మరణం.. తల్లి, తండ్రి పరిస్థితి విషమంగా ఉండడంతో దగ్గరలో ఉన్న కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలోకి తరలించడం జరిగింది. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సింది ఉంది.



# వేసవి క్రికెట్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ఉమ్మడిమహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ కార్యదర్శి,ఉపాధ్యక్షులు రాజశేఖర్,సురేష్**

**ఏబీసి మైదానంలో ప్రారంభమైన క్రికెట్ శిక్షణా శిబిరం**






**నాగర్ కర్నూల్, మే 13(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఏ బి సి మైదానంలో నెలరోజుల పాటు నిర్వహించనున్న ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యర్శి యం.రాజశేఖర్,ఉపాధ్యక్షులు సురేష్ కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని ఈ ప్రాంత యువకులు సద్వినియోగం చేసుకొని క్రికెట్ రంగంలో రాణించాలని వారు కోరారు. నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాలకుశిక్షణ ఇన్చార్జీలుగా మొహమ్మద్ మోసిన్, సతీష్ లు ఉంటారని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయాలన్న సంకల్పంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహించి క్రికెట్ రంగంలో తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ శిక్షణ ఇస్తున్నామన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే వేసవి క్రికెట్ ఉచిత శిక్షణ శిబిరాలకు అనూహ్య స్పందన వస్తుందన్నారు. నాగర్ కర్నూల్ పట్టణంలో యువకులు తమ పేర్లను నమోదు చేసుకొని శిక్షణ కోసం రావడం అభినందనీయమన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నెలరోజుల పాటు నిర్వహిస్తున్న క్రికెట్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ క్రీడా పట్ల మెలుకువలు నేర్చుకోవాలని వారు అన్నారు. సురేష్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ప్రతి జిల్లా నుంచిఈ నెల15న నాగర్ కర్నూల్ జిల్లా అండర్ 19 అండర్ 23 జట్లను ఎంపిక చేసి లీగ్ మ్యాచ్‌లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఐదు జిల్లాలలోని జట్ల నుండి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు కోసం ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందే క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



## విద్యుత్ స్తంభం ఏర్పాటు

**రాజోలి, మే 13 (జనంసాక్షి) :**
అలంపూర్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు తూర్పు గార్లపాడు గ్రామంలోని ప్రధాన రహదారి నందు రూ.2లక్షల విలువ గల పెద్ద ఎల్ఈడి విద్యుత్ స్తంభం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి, దేవదాసు పూజ చేసి స్విచ్ ఆన్ చేశారు. గ్రామాభివృద్ధికి సహకారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యేకు ఎల్ఈడి లైట్స్ ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగన్న, గిడ్డన్న, భాస్కర్, గిడ్డన్న దేవసాయం తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి మృతి

**ఉర్కొండ మే 13 (జనం సాక్షి) :**




మండలంలోని జకినాలపల్లి గ్రామానికి చెందిన కాలే ఈశ్వరయ్య (38) అనే యువకుడు ఉరి వేసుకుని మరణించడం జరిగింది. అతనికి భార్య నాగమణి, కూతురు, కుమారుడు ఉన్నారు. భార్యాభర్తల మధ్య చిన్నపాటి గొడవ జరగడంతో మనస్థాపానికి గురి అయ్యి ఉరి వేసుకుని మరణించడం జరిగింది. ఇంటికి పెద్దదిక్కు కోల్పోవడంతో ఆ ఇంటిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి మరణించడంతో చుట్టుపక్కల వారు గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ విషయం పట్ల పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలియజేశారు.

## 15న జిల్లా స్థాయి క్రికెట్ జట్ల ఎంపికలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 13 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా స్థాయి అండర్ 19,23 ఏళ్లలోపు క్రికెట్ జట్ల ఎంపిక ఈనెల 15న నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఎండిసిఎ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ తెలిపారు. పాల్గొనే క్రీడాకారులు బర్త్ సర్టిఫికేట్,ఆధార్ కార్డు తీసుకుని 15వ తేదీన ఉదయం 9 గంటల వరకు రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఎంపికైన వారు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నారాయణపేట జట్టు 5 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు 9100753683 నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## సమయపాలన పాటించని జిల్లా మైనింగ్ కార్యాలయ అధికారులు

**గద్వాల్ రూరల్ మే13 జనంసాక్షి**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు సమయపాలన పాటించని జిల్లా మైనింగ్ కార్యాలయ అధికారులు.ప్రజలు ఇబ్బంది పడరాదని అన్ని శాఖలు ఒకే చోట ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మంచి ఆలోచనతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే ఉండేటట్లు నిర్మించడం జరిగింది.కానీ కొన్ని శాఖల జిల్లా కార్యాలయాలు పనిచేసే అధికారులు సమయపాలన పాటించడం లేదని అందులో భాగంగానే జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న జిల్లా మైనింగ్ కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించకుండా ఉదయం 11:45 దాటిన అధికారులు కార్యాలయంలో కనబడకపోవడంతో మైనింగ్ కార్యాలయంలో కుర్చీలన్నీ ఖాళీగా కనిపించాయి.కొన్ని సందర్భాల్లో ప్రజలు మైనింగ్ అధికారులకు అక్రమ మట్టిని తరలిస్తున్నారని తెలిపిన మాకు సంబంధం లేదని మీరు ఎమ్మార్వోకి ఎస్సైకి తెలియపరచాలని అని అన్నారని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా ఇలాంటి సమయపాలన పాటించని అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని,ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రజలు జిల్లా కలెక్టర్ ను ప్రజలు కోరుతున్నారు.



# ‘నా పొలము కబ్జా అయింది నన్ను కాపాడండి మహాప్రభో’

**గద్వాల నడిగడ్డ, మే 13 (జనం సాక్షి)**
నా భూమి కబ్జా అయింది నన్ను కాపాడండి మహాప్రభో అని మంగళవారం మల్దకల్ మండలం బిజ్వారము గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వర్లు అనే దివ్యాంగ వృద్ధుడు ఉదయం నుండి సాయంకాలం 7 గంటల వరకు జిల్లా కలెక్టర్ ముందర భోజనం చేయకుండా కూర్చున్నాడు. వివరాల్లోకెళ్తే జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామానికి చెందిన కే వెంకటేశ్వర్లు అతని తండ్రి కే వెంకన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండవ బెటాలియన్‌లో పోలీస్ గా ఉద్యోగం చేసి పదవి విరమణ పొందిన తర్వాత అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అతనికి బిజ్వారం



గ్రామంలో 5 ఎకరంల అసైన్ భూమిని ఇచ్చారని అనంతరము తన పేరు మీద పట్టా మార్పిడి కూడా చేసుకున్నానని ఇప్పుడు గ్రామంలో కొంతమంది తమ పొలమును కబ్జా చేశారని ఈ విషయాన్ని తాసిల్దార్ దగ్గర నుండి కలెక్టర్ వరకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన తమకు చీమకుట్టినట్లు కూడా కావడంలేదని, అందుకే ఉదయం నుండి కలెక్టర్ కార్యాలయం ముందు కూర్చుంటే స్థానిక పోలీసులు వచ్చి మిమ్ములను మా ఎస్ఐ పిలుస్తున్నారని రావాలని కోరగా అతని నాకు న్యాయం జరిగే వరకు వచ్చేది లేదని భీష్మించుకొని కూర్చున్నాడు. గతంలో కూడా ఇలాగే పోలీసులు తమను తీసుకువెళ్లారని నేను వెళ్లిన నా పని అయ్యేంతవరకు మళ్ళీ ఇక్కడే వచ్చి కూర్చుంటానని తెగేసి చెప్పాడు. చేసేది ఏమీ లేక అక్కడ వచ్చిన పోలీసులు అతనిని టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**గద్వాల టౌన్ ఎస్ఐ వివరణ**
ఈ విషయంపై గద్వాల టౌన్ ఎస్సై కళ్యాణ్ రావు ను వివరణ కోరగా ఆ వ్యక్తి రోడ్ల మీదకు వచ్చి బస్సులను ఆపుతున్నట్లు తమకు తెలిసిందని అందుకే పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు.

## జనసంద్రంగా మారిన జములమ్మ ఆలయం





**గద్వాల్ రూరల్ మే 13 జనంసాక్షి**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కోరికలు తీర్చికొంగు బంగారు జమ్మిచేడు జమ్ములమ్మ పరశు రామ స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. పక్క రాష్ట్రం ఆంధ్ర కర్ణాటక తెలంగాణ సరిహద్దు ప్రాంతాల నుండి భక్తులు అమ్మవారికి తమ మొక్కులను తీర్చుకున్నారు. వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం అంతా కిక్కిరిసిపోయింది. దేవాలయ నిర్వాహకులు అమ్మవారికి పూజలు పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు.

## సీబీఎస్ఈ పరీక్షల్లో అలంపూర్ మాంటిస్సోరి విద్యార్థుల విజయ దుందుభి

### జిల్లాలో మొదటి స్థానం సాధించిన సందీప్ రెడ్డి

**మానవపాడు, మే 13 (జనం సాక్షి)**
అలంపూర్ స్థానిక మాంటిస్సోరి పాఠశాల పదవ తరగతి విద్యార్థులు 2024-%25 విద్యా సంవత్సరానికి గాను జరిగిన సీబీఎస్ఈ బోర్డు పరీక్షల్లో అసాధారణ ఫలితాలను సాధించి, విద్యా రంగంలో సాటిలేని విజయాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ ఈ సంవత్సరం పరీక్షలు రాసిన మొత్తం 333 మంది విద్యార్థులూ 100% ఉత్తీర్ణతో 319 విద్యార్థులు (95.50%) సాధించడం ఎంతో సంతోషదా యకమని తెలిపారు. సందీప్ రెడ్డి 488/500 (98%) మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానం, సాయి అహల్య 484/500 మార్కులతో ద్వితీయ స్థానం, కార్తిక్ యాదవ్ 480/500 మార్కులతో తృతీయ స్థానం సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. 450/500 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య ఏకంగా 37గా ఉండడం పాఠశాల విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తోంది. విద్యాబోధన మరియు ఫలితాలలో, 1998 సంవత్సరం నుండి మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో మాంటి స్సోరి పాఠశాల ప్రతిష్ఠాత్మక స్థానం ఆక్రమిస్తున్నది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ కె. యస్. వి. రవి ప్రకాశ్ మాట్లాడుతూ, సీబీఎస్ఈతో పాటు పదవ తరగతి పరీక్షలలోను మాంటిస్సోరి విద్యార్థులు అత్యున్నత ఫలితాలను సాధించడం



B SANDEEP REEDY
488/500

విశేషమైన విషయం అని కొనియాడారు. ఈ ఉన్నత ఈ విజయం సాధించిన విద్యార్థులకు, బోధించిన ఉపాధ్యాయులకు, మాపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నామని మాంటిస్సోరి పాఠశాల యజమాన్యం తెలియజేశారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీ



**ఉర్కొండ మే 13,(జనం సాక్షి) :**
రోడ్డు భద్రతలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ఆదేశాల మేరకు కల్వకుర్తి డి.ఎస్.పి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కల్వకుర్తి సిఐ నాగార్జున ఆధ్వర్యంలో ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ వెల్దండ, కల్వకుర్తి ,చారకొండ, వంగూరు, పోలీస్ స్టేషన్ ల ఎస్ఐలు వారి సిబ్బందితో కలిసి దాదాపు 50 మంది పోలీస్ సిబ్బంది తో మంగళవారం రోజు సాయంకాలం ఊరుకొండ మండలంలోని ఆంజనేయస్వామి ఆలయంలో దగ్గర వాహన తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనాల తనిఖీలలో తాగి వాహనం నడిపిన 3, లైసెన్సు లేని 2 ఇన్సూరెన్స్ లేని 3 నెంబర్ ప్లేట్లు లేని 3 వాహనాలను మొత్తం 13 వాహనాలను (బైక్ లు 11, కార్లు 1,ఇతర వాహనాలు 1) సీజ్ చేయడం జరిగింది. ఇట్టి వాహనాలపై కేసులు నమోదు చేసి వాహన యజమానులను, డ్రైవర్లను కల్వకుర్తి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరుగుతుంది. కావున ఈ సందర్భంగా పోలీసు వారు కల్వకుర్తి సబ్ డివిజన్లోని అన్ని గ్రామాల వహనదారులకి తెలియజేయడమేమనగా ఎవరైనా సరైన పత్రాలు లేకుండా, నడిపిన తాగి, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన, మైనర్ లకు వాహనాలు ఇచ్చిన అట్టి వాహనాలు సీజ్ చేయబడును అదేవిధంగా వాహన యజమానుల పైన కేసులు నమోదు చేయబడును కావున ప్రజలందరూ తప్పకుండా రోడ్డు భద్రత నియమాలను పాటించి మీ విలువైన ప్రాణాలను అదేవిధంగా ఎదుటివారి ప్రాణాలను కాపాడవలసిందిగా ఈ సందర్భంగా తెలియ చేశారు.